మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| రంగారెడ్డి | శనివారం | 13-09-2025 | సంపుటి : 14 | సంచిక :98 | పేజీలు :8 | వెల : 3 రూ |
| RangaReddy | Saturday | 13-09-2025 | Volume :14 | Issue:98 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

# సింగరేణి బోర్డు కీలక నిర్ణయం..



**హైదరాబాద్, సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్)** సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఖనిజాల తవ్వకాల్లోనూ పాల్గొనాలని సింగరేణి బోర్డు నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. తద్వారా సింగరేణి సంస్థకు నష్టం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు ఆయన ఇవాళ (శుక్రవారం) మీడియాతో మాట్లాడారు.సింగరేణి బోర్డు బొగ్గు తవ్వకాలు పెంచడంతోపాటు ఇతర మినరల్స్ మైనింగ్ చేయాలని నిర్ణయం తీసుకుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాయచూరు, దేవదుర్గ ప్రాంతాల్లో కాపర్ అండ్ గోల్డ్ మైనింగ్ యాక్షన్‌లో సింగరేణి పాల్గొందని గుర్తు చేశారు. దాని వల్ల సింగరేణి 37.75శాతం వాటాను దక్కించుకుందని హర్షం వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాల్లోని ఎన్టీపీసీలకు సింగరేణి బొగ్గు సరఫరా చేస్తోందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మరో 25 ఏళ్లకు సరిపడా మాత్రమే బొగ్గు నిల్వలు ఉన్నాయని చెప్పారు.సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు వ్యక్తులకు వెళ్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్‌లు ఇప్పటికే ప్రైవేటు వ్యక్తులకు వెళ్లాయని గుర్తు చేశారు. అందుకే సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనాలని సూచించారు. దాంతో సింగరేణిలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యం అవుతోందని పేర్కొన్నారు. దేశానికి క్రిటికల్ మినరల్స్ అందించడంలో భాగస్వామ్యం ఉండాలనే లక్ష్యంతో సింగరేణి ముందుకు వెళ్తుందని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు.

# రాహుల్ గాంధీ..
## ఈ చోరీ సంగతేంటి మరి?:



**హైదరాబాద్, సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్)** 'ఓటు చోరీ' గురించి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణల కంటే, 'ఎమ్మెల్యేల చోరీ' కూడా చిన్న నేరం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాహుల్ గాంధీకి సిగ్గు లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల ఫొటోలు పెట్టి మరీ.. కేటీఆర్ ఇవాళ(శుక్రవారం) సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ ఎక్స్ లో హాట్ కామెంట్స్ చేశారు.తమ బీఆర్ఎస్ పార్టీలో గెలిచి పార్టీ మార్చిన ప్రతి ఎమ్మెల్యే.. రాహుల్ గాంధీతో సహా అనేక మంది కాంగ్రెస్ నేతలను స్వయంగా కలిశారని కేటీఆర్ ఫొటోలతో సహా పోస్ట్ చేశారు. వారితో తీసుకున్న ఫోటోలను సోషల్ మీడియాలో చూపించి 'ఇవ్వాళ వీళ్లను మీరు గుర్తుపట్టగలరా?' అని కేటీఆర్ సెటైర్లు వేశారు.

'బీఆర్ఎస్ టికెట్ మీద గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలు ఇప్పుడు తాము కాంగ్రెస్‌లో చేరలేదంటున్నారు. అది కాంగ్రెస్ కండువా కాదు అని అంటున్నారు. మీరు దీన్ని ఒప్పుకుంటారా' అని కేటీఆర్ ప్రశ్నించారు.ఇది ఎమ్మెల్యేల చోరీ కాకపోతే ఇంకేమిటి?' అని ప్రశ్నించిన కేటీఆర్.. దీనికి రాహుల్ గాంధీనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటు చోరీ గురించి రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలకంటే, 'ఎమ్మెల్యేల చోరీ' కూడా చిన్న నేరం కాదని కేటీఆర్ మండిపడ్డారు. ఈ ద్వంద ప్రమాణాలపై రాహుల్ గాంధీకి సిగ్గులేదని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# గోదావరి, కృష్ణా పుష్కరాలపై సీఎం స్పెషల్ ఫోకస్

**హైదరాబాద్, సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్)** గోదావరి, కృష్ణా పుష్కరాల నిర్వహణపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ(శుక్రవారం) కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధిపై పలు కీలక సూచనలు చేశారు. శాశ్వత ప్రాతిపదికన సెంట్రిక్ ఘాట్స్ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రముఖ ఆలయాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని శాశ్వత ఘాట్స్ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహకంలోని ఆలయాలను క్షేత్రస్థాయిలో సందర్శించి అనువైన వాటిని ఎంపిక చేయాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతోపాటు ఇతర ప్రముఖ ఆలయాలను సందర్శించి ప్రత్యేకంగా జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర పరిధిలోని జాతీయ రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరివాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతోపాటు రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. పుష్కరాల సమయంలో దాదాపు రెండు లక్షల మంది ఒకేసారి



ఘాట్స్ వద్ద స్నానమాచరించేందుకు వీలుగా ఉండేలా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. ప్రతీ ఆలయానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వేర్వేరుగా ఘాట్స్ డిజైన్లు రూపొందించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాల్లో పర్యాటక శాఖ, నీటిపారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# కవిత ఇంటికి తల్లి శోభ..




**హైదరాబాద్, సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్)** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సతీమణి శోభ.. ఎమ్మెల్సీ కవిత నివాసానికి వెళ్లారు. బుధవారం రాత్రి జరిగిన అల్లుడు అనిల్ పుట్టిన రోజు కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా శోభ.. కవితకు ప్రత్యేకంగా కొన్ని సూచనలు చేసినట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. కొద్ది రోజులు నిదానంగా ఉండాలని, అన్నీ సర్దుకుంటాయని చెప్పినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, సంతోశ్ అవినీతి అనకొండలని.. వారి వల్లే కేసీఆర్‌కు అవినీతి మరక అంటిందని పది రోజుల క్రితం కవిత చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. పర్యవసానంగా ఆమె పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన సంగతి తెలిసిందే. కల్వకుంట్ల కుటుంబంలో తీవ్ర విభేదాలు తలెత్తాయని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరిగింది.

2లో

# 'నేను మీ బ్రహ్మానందం' పుస్తకావిష్కరణ..

**ఢిల్లీ: సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్)**తెలుగు సినిమా పరిశ్రమకు దొరికిన వజ్రం హాస్యనటుడు బ్రహ్మానందం. తెలుగు చిత్రాల్లోనే కాకుండా అనేక విభిన్న భాషా చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా పరిచయం అక్కర్లేని వ్యక్తిగా ఎదిగిన ఆయన ప్రయాణం ఎంతోమందికి మార్గదర్శకం. అయితే.. బ్రహ్మానందం తాజాగా.. 'నేను మీ బ్రహ్మానందం' అనే ఆత్మకథ రాశారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం దేశ రాజధాని ఢిల్లీలో ఘనంగా నిర్వహించారు. ఈ

2లో



# ప్రధాని మోదీ సుడిగాలి పర్యటన



**ఢిల్లీ: సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సెప్టెంబర్ 13 నుండి 15 వరకు మిజోరం, మణిపూర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బీహార్ రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఆయన మొదట సెప్టెంబర్ 13 శనివారం మిజోరంను సందర్శించి, ఉదయం 10 గంటలకు ఐజ్వాల్‌లో రూ.9,000 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతారు. అక్కడ్డ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధానమంత్రి ప్రసంగిస్తారు. దీని తరువాత, ప్రధాని మణిపూర్‌ను సందర్శించి, మధ్యాహ్నం 12:30 గంటలకు చురచంద్‌పూర్‌లో రూ.7,300 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. ఇక్కడ హాజరైన ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగిస్తారు.ఇంఫాల్‌లో మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రధాని 1,200 కోట్ల రూపాయల విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రారంభించి, బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఆ తర్వాత, సాయంత్రం 5 గంటలకు అస్సాం చేరుకుని, గువాహటిలో జరిగే భారతరత్న డాక్టర్ భూపేన్ హజారికా 100వ జయంతి వేడుకల్లో పాల్గొంటారు. సెప్టెంబర్ 14న, అస్సాంలో 18,530 కోట్ల రూపాయల విలువైన ప్రధాన మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. ఇక ఉదయం 11 గంటలకు ఆయన దరాంగ్‌లో వివిధ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ప్రధానమంత్రి మోదీ మధ్యాహ్నం 1:45 గంటలకు గోలాఘాట్‌లో అస్సాం బయో-ఇథనాల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన నుమాలిఘర్ రిఫైనరీ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు. గోలాఘాట్‌లో పాలీప్రొఫైలిన్ ప్లాంట్‌కు కూడా ఆయన శంకుస్థాపన చేస్తారు. సెప్టెంబర్ 15న, ప్రధానమంత్రి పశ్చిమ బెంగాల్‌ను సందర్శిస్తారు. ఉదయం 9:30 గంటలకు కోల్‌కతాలో 16వ కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్-2025ను ప్రారంభిస్తారు.బెంగాల్ పర్యటన తర్వాత ప్రధాని బీహార్‌కు బయలుదేరి, మధ్యాహ్నం 2:45 గంటలకు పూర్ణియా విమానాశ్రయం కొత్త టెర్మినల్ భవనాన్ని ప్రారంభిస్తారు. దీంతో పాటు, పూర్ణియాలో దాదాపు రూ. 36,000 కోట్ల విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేసి, ప్రారంభిస్తారు. బీహార్‌లో జాతీయ మఖానా బోర్డును కూడా ఆయన ప్రారంభిస్తారు. ఈ బోర్డు కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఉత్పత్తి, అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. పంటకోత నిర్వహణను బలోపేతం చేస్తుంది. ప్రాసెసింగ్‌ను ప్రోత్సహిస్తుంది. మఖానా మార్కెట్, ఎగుమతి, బ్రాండ్ అభివృద్ధిని సులభతరం చేస్తుంది. ఇది బీహార్ తోపాటు దేశంలోని మఖానా రైతులకు ప్రయోజనం చేకూరుస్తుంది.దేశంలోని మొత్తం మఖానా ఉత్పత్తిలో బీహార్ దాదాపు 90 శాతం వాటాను కలిగి ఉంది. మధుబని, దర్భంగా, సీతామర్హి, సహర్సా, కతిహార్, పూర్నియా, సుపాల్, కిషన్‌గంజ్, అరారియా వంటి ప్రధాన జిల్లాలు మఖానా ఉత్పత్తికి ప్రధాన కేంద్రాలు. ఎందుకంటే ఈ జిల్లాల వాతావరణం, సారవంతమైన నేల మఖానా అద్భుతమైన నాణ్యతకు దోహదం చేస్తాయి. బీహార్‌లో మఖానా బోర్డు స్థాపన రాష్ట్రంలో.. దేశంలో మఖానా ఉత్పత్తిని బాగా పెంచుతుంది. ఈ రంగంలో ప్రపంచ పటంలో బీహార్ ప్రతిష్టను బలోపేతం చేస్తుంది.

# ఓ తల్లి కిరాతకం...

**మెదక్, సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్)** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం శభాష్‌పల్లిలో దారుణం జరిగింది. అక్రమ సంబంధానికి అడ్డువస్తోందని రెండు సంవత్సరాల కూతురిని చంపి పూడ్చిపెట్టింది ఓ తల్లి. చిన్నారి తల్లి మమత, ప్రియుడు ఫయాజ్ ఈ దుర్మార్గానికి ఒడిగట్టారు. అనంతరం వీరిద్దరూ గుంటూరుకి పారిపోయారు. ఇదిలా ఉంటే, మే 27వ తేదీ నుంచి తన కూతురు, భార్య కనిపించడం లేదంటూ మమత భర్త పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.. మమతను ఆమె ప్రియుడు ఫయాజ్ ను గుంటూరులో పట్టుకున్నారు. మమతను విచారించగా కూతురిని చంపినట్లు ఒప్పుకుంది.ప్రియుడితో కలిసి రెండేళ్ల కన్న కూతుర్ని చంపి గ్రామ శివారులో వాగు దగ్గర పూడ్చి పెట్టామని మమత పోలీసులకు చెప్పింది. ఘటనా స్థలానికి ఇరువుర్ని తీసుకెళ్లిన పోలీసులు, ఈ రోజు చిన్నారి మృతదేహాన్ని బయటకు తీశారు.

## 'నేను మీ బ్రహ్మానందం' పుస్తకావిష్కరణ..

కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో 'నేను మీ బ్రహ్మానందం' అనే పుస్తకాన్ని ఆంగ్లం, హిందీ భాషల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. 30 ఏళ్ల సినీప్రస్థానంలో వెయ్యికిపైగా చిత్రాల్లో నటించిన హాస్యరాజు బ్రహ్మానందం అని వెంకయ్య నాయుడు కొనియాడారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన గొప్పనటుడని ప్రశంసించారు. పాకపాకలు షో ద్వారా బ్రహ్మానందం సినీరంగంలోకి అడుగుపెట్టారని గుర్తు చేశారు. సాధారణ కుటుంబం నుంచి సినీ రంగంలోకి వచ్చి శిఖరాగ్ర స్థానానికి చేరుకున్న ఆయన ప్రస్థానం ఒక ప్రభంజనమని కొనియాడారు. ఈ పుస్తకం దేశవ్యాప్తంగా ఉన్న పాఠకులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాల్లోనూ ముందుండే బ్రహ్మానందం.. మానవతా విలువలకు ప్రతీకని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. బ్రహ్మానందం ఆత్మకథ పుస్తకం ఇప్పటికే ఆరు భాషల్లో ప్రచురణలో ఉన్న విషయం తెలిసిందే.

# కవిత ఇంటికి తల్లి శోభ..

తదనంతరం కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్ పలుమార్లు భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో కవిత నివాసానికి ఆమె తల్లి వెళ్లడం ఆసక్తిని రేపింది. ఈ నెల 5న జరిగిన కవిత కుమారుడి బర్త్ డే కార్యక్రమానికి శోభ హాజరుకాలేదని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. 'కవిత కుమారుడి బర్త్‌డే సందర్భంగా ఇంట్లో సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకుంటారు. ఈ కార్యక్రమానికి శోభతో పాటు కుటుంబసభ్యులంతా హాజరవుతారు. అయితే ఈసారి అలా జరగలేదు. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొంటూ ఈ నెల 2న కవితను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో, తనకుమారుడి బర్త్‌డే కార్యక్రమానికి రావాలని కవిత ఆహ్వానించినా.. ఆమె తల్లి రాలేదు. అయితే, కొత్త బట్టలు, పూజా సామగ్రి పంపించారు' అని పార్టీ వర్గాలు తెలిపాయి.

## ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి చొరవతో మల్లాపూర్ లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం : నెమలి అనిల్ కుమార్

-బస్తీ బాటలో" ఇచ్చిన మాటను నిలబెట్టుకుని కాంగ్రెస్ పార్టీ

- ఎస్. సి. బస్తీలో శరవేగంగా జరుగుతున్న డ్రైనేజీ మరమ్మతుల పనులు



**ఉప్పల్, సెప్టెంబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ లోని ఓల్డ్ మల్లాపూర్ లో ఇటీవలే నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో వచ్చిన సమస్యల్లో ఎస్ సి. బస్తీ లో చాల రోజులనుండి ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజీ సమస్య తీరనుంది. గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఇచ్చిన మాట ప్రకారం ఉప్పల్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి చొరవతో అధికారుల సహకారంతో పనులు శరవేగంగ జరుగుతున్నాయి,ఈ సందర్భంగా అనిల్ కుమార్ పనులను పర్యవేక్షించి అధికారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తిచేయాలని కోరడం జరిగింది.కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్ సి. సెల్ అడ్వైసర్ పీజీ..సుదర్శన్ ,మల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్ ,కోయలకొండ రాజేష్ ,కె.శివ ,బస్తీ వాసులు యెడల గణేష్ ,రఘు ,ప్రసాద్ ,సురేష్ ,నవీన్ ,హరి తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం డైరెక్టర్ గా శ్రీవాణి చౌదరి నియామకం



**హైదరాబాద్, సెప్టెంబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు తెలంగాణా రాష్ట్రం నాగోల్ ప్రాంతానికి చెందిన వి. శ్రీవాణి చౌదరి ని తెలంగాణా రాష్ట్ర మహిళా విభాగం డైరెక్టర్ గా హెడ్ సంస్థ చైర్మన్ మాధవ్ నియమించారు. ఈ సందర్భంగా శ్రీవాణి చౌదరి మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను మహిళా డైరెక్టర్ గా నియమించినందుకు చైర్మన్ మాధవ్ నా నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ లకు ధన్యవాదాలు తెలియజేశారు. నా శక్తి మేరకు సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తానని బాధితులకు అండదండగా ఉంటానని, బాధితులకు న్యాయం లభించే లాగా పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరపున మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు. పదవి స్వీకరించినందుకుగాను సంస్థ సభ్యులు, పుర ప్రముఖులు శ్రీ వాణి చౌదరి కి శుభాకాంక్షలు తెలియజేశారు.


## జలమండలి అధికారులతో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ సమీక్ష సమావేశం

- యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి అధికారులకు సూచించిన కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్, సెప్టెంబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ వాటర్ వర్క్స్ అధికారులు డీజీఎం రజనీకాంత్, మేనేజర్ లావణ్య, సత్యనారాయణ లతో కలిసి కార్పొరేటర్ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. డివిజన్ లోని మంజూరైన పనులను చేయాల్సిన నూతన పనులకు ప్రతిపాదనలు తయారు చేయాల్సిన విషయాలపై సుదీర్ఘంగా సమావేశంలో చర్చించారు.
డివిజన్ లోని చిల్కానగర్, బీరప్ప గడ్డ, 25 కాలనీలో సీవరేజ్, వాటర్ పైప్ లైన్ల నిర్మాణం కోసం నూతన ప్రతిపాదనలు తయారు చేయాలని, మంజూరైన పనులను వెంటనే పూర్తిచేసే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని, పనులు జరుగుతున్న సమయాన కచ్చితంగా పర్యవేక్షణ ఉండాలని వారిని ఆదేశించడం జరిగింది.
కార్యక్రమంలో వాటర్ వర్క్స్ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

## మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావుకు సభ్యత్వం ఇచ్చిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు



**హైదరాబాద్, సెప్టెంబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** మున్నూరు కాపు ముద్దు బిడ్డ, మున్నూరు కాపు భీష్మ పితామహుడు, మాజీ పి సి సి, రాజ్యసభ సభ్యులు వి. హన్మంత్ రావు కి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇందూరి తిరుపతి పటేల్, కడుదల సోమయ్య పటేల్ లు కలిసి శుక్రవారం మున్నూరు కాపు సంఘం సభ్యత్వం ఇచ్చారు. ఈ సందర్భంగా వి హనుమంతరావు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇందూరి తిరుపతి పటేల్ కడుదల సోమయ్య పటేల్ లు మాట్లాడుతూ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్నారని తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కి మున్నూరు కాపు సంఘం నేతలు ముందుకు వచ్చి సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌని సత్యనారాయణ పటేల్, సకినాలా నర్సింగ్ రావు పటేల్, మల్లెల పాపరావు పటేల్, గౌని రాములు పటేల్,శ్రీ రంజిత్ పటేల్ లు తదితరులు పాల్గొన్నారు.

## మీర్పేట్ హౌసింగ్ బోర్డు లో వాటర్ వాష్ సెంటర్ ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి





మీర్పేట్ హౌసింగ్ బోర్డు లో వాటర్ వాష్ సెంటర్ ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, సెప్టెంబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై హౌసింగ్ బోర్డు వాటర్ వాష్ సెంటర్ ప్రారంభించారు. నిర్వాహకులు కాంగ్రెస్ నాయకులు సిహెచ్. సురేష్ ముఖ్య అతిథులు పరమేశ్వర్ రెడ్డి కి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లిపరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ– ముందుగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి తనను ఆహ్వానించిన నిర్వాహకులను అభినదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. యువత కాలయాపన చేయకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని, వ్యాపారవేత్తలుగా ఎదగాలని, ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. దేశ భవిష్యత్ కి యువతే వెన్నెముక అన్నారు. హౌసింగ్ బోర్డు వాటర్ వాష్ సెంటర్ నిర్వాహకులు మన్నికైన సేవలందించి వినియోగదారుల మన్ననలు పొంది వ్యాపారాభివృద్ధి పొందాలన్నారు.
ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన ప్రెసిడెంట్ కప్పర్ సాయి కిరణ్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు బండిరాల కిషోర్, రాయని ఉదయ్ కిరణ్, మల్లేష్, సురేష్ గౌడ్, అజీజ్, జిల్లా అగ్రికల్చర్ మార్కెటింగ్ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, ఆకాష్, మహేందర్, బాలకృష్ణ, బీసీ సంఘం జేఏసీ చైర్మన్ వెంకన్న గౌడ్, చిన్న, రాజు, నవీన్ గౌడ్, జెమినీ, గణేష్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజేష్, తరుణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# 3వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష



**ఘట్కేసర్ సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని మండల ఆఫీస్ కార్యాలయం ఎదుట 3వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష, రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో మూడవరోజు దీక్షలో కట్లం గౌరీ శంకర్, కట్నం శివకుమార్, రసకట్ల నరసింహ, కోరిన రాములు, పూస సత్యనారాయణ, చిలుకూరి ఆనంద్ కూర్చున్నారు. నూతనంగా ఎన్నికైన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ దీక్షలో పాల్గొని రైతుల కు సంఘీభావం వ్యక్తం చేశారు, సాయంత్రం వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు.
అనంతరం వరికుప్పల లింగస్వామి దీక్ష స్థలంలో వర్షం కారణంగా చిత్తవడంతో దీక్ష స్థలాన్ని మట్టితో కప్పి, చదును చేశారు. రైతు సాధన సమితి సభ్యులు లింగస్వామికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, అఖిలపక్ష నాయకులు, ఉమ్మడి మండల నాయకులు ఉన్నారు.

## చివరి భూముల వరకు నీరు అందిస్తాం వడ్లమూడి అప్పారావు



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు మండలం అమరావతి మేజర్ 14వ డిస్ట్రిబ్యూటరీ కమిటీ సర్వసభ్య సమావేశం శుక్రవారం పెదకూరపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాలతో చివరి భూముల వరకు నీరు అందిస్తామని తెలిపారు డిసి పరిధిలోని కాలవల్లో నీటి సరఫరా నీటి నియంత్రణలపై చర్చించారు కాలవల్లో వృధాగా పోతున్న నీటిని అరికట్టటం చివరి భూములన్నిటికీ నీరు చేరేలా ప్రణాళిక సిద్ధం చేయడం అవసరం మేరా లస్కర్ల నియామకం రెగ్యులర్ సమస్యలపై చర్చించారు కాలువల పూడికతీత పనులు పూర్తిస్థాయిలో జరిగాయని నీటి సరఫరాకు ఎలాంటి అవరోధం ఉండదని అధికారులు అన్నారు ఈ కార్యక్రమంలో డిసి వైస్ చైర్మన్ మందడి నరసింహారావు, డిఈ కృష్ణ ,ఏఈ చిరంజీవి రెడ్డి, నరేంద్ర కుమార్ ఇరిగేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక అంశాలు నేర్చుకునేందుకు టీఎల్ఎం మేళా : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : విద్యార్థులు పాఠ్యాంశాల్లో ప్రాథమిక అంశాలు నేర్చుకునేందుకు, ఉపాధ్యాయులు బోధన పద్ధతుల్లో వినియోగించేందుకు టీఎల్ఎం(టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) మేళాలు ఎంతో ఉపయోగపడతాయని, టీచర్ల ప్రతిభకు దిక్సూచిలా పని చేస్తాయని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన టీఎల్ఎం మేళాను ఆయన ప్రారంభించారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుభాష్ చంద్రారెడ్డి ని కార్పొరేటర్ రాగం ఆహ్వానించి సత్కరించారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులు వివిధ రకాల ఆకృతులతో తయారు చేసిన చిత్రాలను పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ టీచర్లు వివిధ రకాల ఆకృతులతో తెలుగు, గణితం, ఇంగ్లిష్‌కు సంబంధించిన చిత్రాలు విద్యార్థులు సులభమైన పద్ధతిలో అర్థం చేసుకునేలా రూపొందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి మేళాలు ఉపాధ్యాయుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలు వెలికి తీయడమే కాకుండా సరికొత్త అంశాలు విద్యార్థులకు తెలిపేలా ప్రయోజనం చేకూరుతుందన్నారు. సంఖ్యాశాస్త్రంలో విద్యార్థుల నైపుణ్యాలను పెంచడం, బోధనలో కొత్త ఆలోచనలు పద్ధతులను అన్వేషించడానికి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. మేళాలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు గమనించి విద్యార్థులందరికీ సులభంగా అభ్యసించవచ్చు ఉపాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, శేరిలింగంపల్లి జెడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రరెడ్డి, మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ రాములు, మాదాపూర్ ప్రధానోపాధ్యాయులు బసవలింగం,%ు=జూహీూ% స్టేట్ జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్, %ు=జూహీూ% మండల ప్రెసిడెంట్ పవన్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, గోపి నగర్ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు శివరాజ్, సురభికాలనీ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు పాండురంగారెడ్డి, సురభికాలనీ ఎంపీపీఎస్ మాజీ ఎస్ఎంసీ ఛైర్మెన్ బస్వరాజ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కర్ణ, దుర్గ భవాని, కేశవరెడ్డి, సీ.ఆర్.పి భాగ్యమ్మ, రాములు, నరేందర్, శ్వేతా, అర్జునయ్య, యూసుఫ్, శివశంకర్, %ూాఎణజ% ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ నీ మర్యాదపూర్వక కలిసిన కార్పొరేటర్లు



**కాజిపేట్ సెప్టెంబర్ 12 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం అనుక్షణం ఎస్సీ వర్గీకరణ కోసం దాదాపు 35 సంవత్సరాల నుంచి ఏకధాటిగా పోరాటం చేస్తున్న మన అన్న మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసిన 63, 31 డివిజన్లో కార్పొరేటర్లు విజయ శ్రీ సయ్యద్ రజాలి మామిడాల రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రాంతి భరత్ రాజ్ నదునూరి కుమార్ స్వామి మాదిగ బబ్లు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మాదిగల కృతజ్ఞత సభ కరపత్రాలు ఆవిష్కరణ

## ముఖ్య అతిథులుగా బ్రహ్మయ్య మాదిగ చిట్టు పాక ప్రభాకర్ మాదిగ





**కాజిపేట్ సెప్టెంబర్ 12 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా కాజీపేట మండల కేంద్రంలో మీడియా సమావేశంలో సెప్టెంబర్ 22న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే మాదిగల కృతజ్ఞత సభ కొరకు ముఖ్యఅతిథులుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలే చేసుకోవచ్చు అనే సుప్రీం కోర్టు అనంతరం 30 సంవత్సరాలు మాదిగ ఆశ ఆకాంక్ష నెరవేరుస్తూ ఎస్సీ వర్గీకరణ చట్టం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ రవీంద్ర భారతి హైదరాబాద్ లో మాదిగల కృతజ్ఞత సభ కు యావత్ మాదిగ జాతి తరలి రావాలని పిలుపునిచ్చారు మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొక్కల వెంకటస్వామి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేరిపోతుల విల్సన్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నరసింహ రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరు ఆశీర్వాదం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎడ్ల సమ్మయ్య వరంగల్ జిల్లా ఇంచార్జ్ ఎడ్ల ఉపేందర్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దాసరపు హనుమకొండ జిల్లా అధ్యక్షులు గాదె మైపాల్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు కమలాపురం మండల అధ్యక్షులు కుమ్మరి నాగేశ్వరరావు తొర్రూరు మండల అధ్యక్షులు సంకినేని సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# వేముల అశోక్ ని సన్మానించిన మహిపాల్ రెడ్డి



**ఘట్కేసర్ సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన కార్యదర్శిగా నియమితులైన వేముల అశోక్ ని ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీస్ మీటింగ్ నిర్వహించిన ఎస్ఎస్ఓ బాలస్వామి



**ఘట్కేసర్ సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో రానున్న మిలాద్ ఉన్ నబి పండగ సందర్భంగా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ బాలస్వామి పీస్ కమిటీ నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి అన్ని కులమత పెద్దలు దాదాపుగా 60 మంది హాజరైనారు, వారిని సామరస్య వాతావరణం లో మిలాద్ ఉన్ నబి పండుగ చేసుకోగలరని, వచ్చిన వారందరికీ బాలస్వామి పలు సూచనలు ఇచ్చారు.

# కాజీపేట విష్ణుపురిలో బొడ్డమ్మ పండుగ ఉత్సవాలు ఘనంగా ప్రారంభం





**కాజిపేట్ సెప్టెంబర్ 12 నమస్తే హైదరాబాద్** హనుమకొండ జిల్లా కాజీపేట విష్ణుపురి ప్రాంతంలో సాంప్రదాయ బద్దంగా బొడ్డమ్మ పండుగ ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పల్లె వాతావరణం పండుగ శోభతో కళకళలాడింది. స్థానికులు పూలతో, బత్తులతో, రంగురంగుల చీరలతో బొడ్డమ్మ అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బొడ్డమ్మ అమ్మవారికి పాలు, పండ్లు, కొబ్బరికాయలు సమర్పించి, పసుపు, కుంకుమలతో తల్లి వ్రతాన్ని ఆచరించారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరై సాంప్రదాయ పాటలు పాడుతూ, తాళాలు చప్పుళ్లతో వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు.

ప్రతీ ఏటా వర్షాకాలం ముగింపు సమయంలో జరుపుకునే ఈ పండుగను గ్రామస్తులు ఎంతో ఆనందంగా జరుపుకుంటారు. పంటలు బాగా పండాలని, గ్రామం అభివృద్ధి చెందాలని ప్రార్థనలు చేశారు

గ్రామంలోని యువతులు, చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. పండుగ సందర్భంగా ఊరంతా వెలుగులతో కళకళలాడింది. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కూడా పాల్గొని గ్రామ ప్రజలతో కలిసి పూజలు చేశారు.

# ఎర్ర రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కె.వినోద్

**పోచారం సెప్టెంబర్ 12 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్ కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగూడ లో పోచారం మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రాజు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఘట్కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్ కుమార్. ఈ కార్యక్రమంలో కొర్రె ముల్ల మాజీ వార్డ్ మెంబర్ మాటూరి రవి పాల్గొన్నారు.



# భవ్య హెల్త్ కేర్ సర్వీస్ నూతనంగా చేపట్టిన 104 సేవలపై దుర్గి మండల ప్రజల హర్షం








**నమస్తే హైదరాబాద** దుర్గి మండల పరిధి లోని 11 గ్రామాలకు భవ్య హెల్త్ కేర్ సర్వీస్ 104 వాహనాల ద్వార అందిస్తున్న వైద్యసేవల పై ఆయా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని 11 గ్రామాలకు ప్రతి రోజు ఉదయం 9 గంటలకు బయలు దేరి ఆ రోజు ఏర్పాటు చేసిన గ్రామంలో సాయంత్రం 4 గంటల వరకు గ్రామ ప్రజలకు వైద్యసేవలు అందిస్తూ ఉంటారు. పేద ధనిక తార తమ్యం లేకుండా అందరికి వైద్య సేవలు అందిస్తున్నారు అని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 104 సేవలలో ఒక వైద్య అధికారి, డేటా ఎంట్రీ ఆపరేటర్ , ఒక ఎమ్ఎల్ హెచ్ పి ఆ గ్రామానికి ఏర్పాటు చేయబడిన ఎ ఎన్ ఎమ్, ఆషా కార్యకర్తలు ఆ రోజు 104 వాహనం వద్ద వైద్యసేవలు అందిస్తారు. మరి ముఖ్యంగా గత ప్రభుత్వం లో 104 బాధ్యతలు చేపట్టిన కంపెనీ అందించిన సేవల ను మించి మెరుగైన సేవలను భవ్య హెల్త్ కేర్ సర్వీస్ కంపెనీ 104 వాహనాల ద్వారా అందిస్తున్న సేవలు మరువలేనివని తెలియజేస్తున్నారు. ఈ బండిలో 14 రకాల పరీక్షల ను అవసరం అయినవారి కి చేస్తూ,సుమారు 75 రకాల మందులను గ్రామాల లో ప్రజల కు అందిస్తున్నారు. ముఖ్యంగా బీపీ,షుగర్ వ్యాధి గ్రాస్థులకు

5లో

# గొప్పవాళ్ల మనుషులు కవిత్వం రాసిన సుధాకర్



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల ప్రధాన చౌరస్తాలో మంచి ఆలోచనతో ఇటు బాధలు కష్టాలు చేరవేస్తూ సుధాకర్ కవిత్వం రాసి ప్రజలకు పంపిన సుధాకర్

అడవికి రాజు సింహమే అయినప్పటికీ అడవిని ఆస్వాదించేది సకల జీవరాశులు కూడా

విశ్వమంతా ప్రకాశించేది సూర్యుడే అయినప్పటికీ ఆ వెలుతురులో తన గమ్యాన్ని చేరేది జీవి కూడా

పూలవనం వనమాలిదే అయినప్పటికీ సుగంధ పరిమళాలు బాటసారివి కూడా.డబ్బు ధనవంతుడికే సొంతం అయినప్పటికీ స్నేహం చేసేది బిచ్చగాడితో కూడా

రాజ్యానికి రాజు రాజే అయినప్పటీకి రాజ్యాన్ని కాపాడేది భటులు కూడా.

నిప్పు అందరికీ అవసరవేం అయినప్పటికీ అందులో ఆహుతి అయ్యేది చివరికి మనం కూడా.

ఈ జీవితం భూమిమీదున్న ప్రతీ జీవిదే అయినప్పటికీ కష్ట సుఖాలు ఒక్క మనుషులకు మాత్రమే.

# కోలుకొండ గ్రామంలో యూరియా కొరతతో రైతుల గోస

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు తమ బాధలు చెప్పుకున్న రైతులు

## వెంటనే స్పందించిన ఎర్రబెల్లి దయాకర్ రావు





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ ):**దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామంలోని యూరియా కొనుగోలు కేంద్రానికి వెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి రైతుల బాధలు తెలియజేసి తక్షణమే యూరియా ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేసిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

రైతులు పొద్దున్నుండి తిండి తిప్పలు లేక ఎరువుల కోసం ఎదురు చూస్తున్న వారికి 1 బస్తా ఇచ్చి మాకు మభ్య పెడుతున్నారు అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రైతులకు ఏం చేశారని అనిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం దొంగ హామీలతో ప్రజల మోసం చేసారని అన్నారు, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం కాయమని తెలిపారు. రైతులు యూరియా కోసం బాధపడుతుంటే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం రైతుల గురించి పట్టించుకునే పాపం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

# గొర్లవాండ్లపల్లి లో హైందవ శంఖారావం

## దేవాలయ స్వయం ప్రతిపత్తి కొరకు సంకల్ప ప్రతిన



**నమస్తే హైదరాబాద్ :** శ్రీ సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం నల్లచెరువు మండలం గొర్లవాండ్లపల్లి గ్రామంలో హైందవ శంఖారావం సంకల్పం గ్రామస్తుల చేత శ్రీ మారమ్మ దేవాలయంలో ఓంకారంతో ప్రారంభించి విజయ మహా మంత్రము శ్రీరామ జయరామ జయ జయ రామ భక్తులు చేత చెప్పారు హైందవ శంఖారావం సంకల్ప ప్రతిన అందరి చేత చేయించారు తర్వాత అందరికీ కృతజ్ఞతలు చెప్పి శాంతి మంత్రము జై ఘోషలు చెప్పారు ఆ తరువాత విశ్వ హిందూ పరిషత్ ధర్మప్రసార విభాగం ధర్మ రక్షక్ %జు% శంకరప్ప. మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై సమాజంపై ధర్మంపై ఏ విధమైన దాడులు జరిగిన తక్షణం స్పందించి సమైక్యంగా పోరాడి రక్షించుకుంటాము అని అన్నారు అదేవిధంగా మతమార్పిడికి గురి దారితప్పిన వారికి అవగాహన కల్పించి తిరిగి స్వధర్మాన్ని పాటించేటట్లు చేయడానికి మా కర్తవ్యం నిర్వహిస్తాము సనాతన హైందవ ధర్మం పరిరక్షణ కోసం తను తన ధనములతో కృషి చేస్తామని హిందూ ధర్మ పరిరక్షక సంఘాలు చేత ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ధర్మప్రసార విభాగం ధర్మ రక్షక్ ఈ శంకరప్ప. మండల టోలి ప్రముఖ శ్రీరాములు. సహ ప్రముఖ రామాంజనేయులు. గ్రామ టో లి సభ్యులు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు...









**నమస్తే హైదరాబాద్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట గ్రామానికి చెందిన విద్యార్థి పోలేపల్లె జయంత్ 15 (సం.)నిన్న తేజస్వి స్కూల్ లో అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మృతికి పట్ల వివరాలను అడిగి తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు....

అదే గ్రామానికి చెందిన కొండ మల్లయ్య, సందేల సుగణ లు అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసాలకు వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు...

అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చుంచు రవి తండ్రి చుంచు రామచందర్ అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు...

ఈ సందర్భంగా హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, 65వ డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీపాద మల్లేష్, కాంగ్రెస్ నాయకులు మాట్లా విష్ణు,పోలేపాక అశోక్, నందిపాక భాస్కర్, చుంచు రవీందర్, కోర్నేలే యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల పవన్ కళ్యాణ్,జట్టి యుగేందర్, సంతోష్ తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు....

# భూములు కోల్పోయిన కుటుంబాలలో ఉద్యోగానికి మొదటి ప్రాధాన్యత! ఎమ్మెల్యే ఇంటూరి



**నమస్తే హైదరాబాద్ :** పారిశ్రామిక అభివృద్ధి కోసం భూములు కోల్పోయిన ప్రతి ఒక్క రైతు కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గరైతులకు భరోసా ఇచ్చారు.

మండలం లోని రావూరు గ్రామంలో రైతులతో ఉదయం సబ్ కలెక్టర్ దామెర హిమ వంశీతో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం త్వరలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని దానికోసం భూములు కోల్పోతున్న ప్రతి ఒక్క రైతుకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. గ్రామంలో రైతులకు ఏవైనా భూ సమస్యలు ఉంటే అర్జీలు ద్వారా సమర్పించినచో అధికారులు వాటి సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తారని తెలిపారు.భూములు కోల్పోయిన రైతుల కుటుంబాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే గారు రైతులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమములో గుడ్లూరు మండల ఎమ్మార్వో విజయభాస్కర్, రెవిన్యూ సిబ్బంది రావూరు గ్రామ , రైతులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆధ్వర్యంలో కోనా రెడ్డి కట్ట కాలువ మరమ్మతులు....








**నమస్తే హైదరాబాద్ :** వర్ధన్నపేట నియోజకవర్గంలోని కోనా రెడ్డి చెరువు కట్ట కాలువ తెగిపోయి విలువైన నీరు వృధాగా పోతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు వెంటనే స్పందించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తన సొంత ఖర్చులతో హిటాచిని తెప్పించారు.

కేవలం మరమ్మతులు చేయించడమే కాకుండా, తానే స్వయంగా హిటాచిని నడుపుతూ పనులను ప్రారంభించారు. కాలువ మరమ్మతు పనుల్లో స్వయంగా పాల్గొంటూ ఎమ్మెల్యే నాగరాజు స్థానిక ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచారు. పనులు పూర్తయ్యే వరకూ దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి తక్షణమే స్పందించిన ఆయన తీరు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, "ప్రజలకు సేవ చేయడమే నా జీవిత లక్ష్యం. నా నియోజకవర్గ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తాను" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం లో గ్రామీణ / పట్టణ విద్యార్థులకు కూడా ప్రైవేట్, కార్పొరేట్ స్థాయి విద్య ఎమ్మెల్యే నాగరాజు...

విద్యార్థులు జ్ఞానాన్ని విస్తరించుకునేలా, సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేలా, సృజనాత్మక ఆలోచనలకు వేదిక..
ప్రతి పాఠశాల /కాలేజీలకి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను...
పాఠశాల /కాలేజీల దాతల సహకారంతో లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, అటల్ టింకరింగ్ ల్యాబ్, ఆడిటోరియం నిర్మాణం చేపట్టగా దాన్ని కలెక్టర్, ఎస్పీ లతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు...









**నమస్తే హైదరాబాద్ :** హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్.పి.హెచ్.ఎస్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో నూతనంగా దాతల సహకారంతో లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, అటల్ టింకరింగ్ ల్యాబ్, ఆడిటోరియం నిర్మాణం చేపట్టగా దాన్ని నేడు హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శభరీష్ , ఎస్పీ సి.హెచ్ రూపేష్ ఐపీఎస్ లతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు....

తొలుత పాఠశాల కాలేజీ దాతల సహకారంతో లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, అటల్ టింకరింగ్ ల్యాబ్, ఆడిటోరియం ప్రారంభానికి విచ్చేసిన సందర్భంగా శాలువాతో సత్కరించారు...

అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ , దాతలను, కలెక్టర్, ఐపీఎస్, ఎమ్మెల్యే కు శాలువాతో సత్కరించి షీల్డ్ ప్రధానం చేశారు...

అదే విధంగా కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థి విద్యార్థినీలకు దాతల సహకారంతో 25వేల రూపాయలు, 10వేల రూపాయలు బహుమతిగా అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-...

విద్యార్థులు జ్ఞానాన్ని విస్తరించుకునేలా, సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునేలా, సృజనాత్మక ఆలోచనలకు వేదికగా ఈ సదుపాయాలు ఎంతో తోడ్పడతాయని తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు దాతలు ముందుకొచ్చి సహకరించడం శుభపరిణామమని అభినందించారు...

విద్యార్థులు ఈ కొత్త సదుపాయాలను సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, ప్రతిభను వెలికితీసుకోవాలని అన్నారు. ఆధునిక సాంకేతిక విజ్ఞానంతో కూడిన ల్యాబ్‌లు, లైబ్రరీలు, ఆడిటోరియం వంటివి ఉండటం వలన గ్రామీణ / పట్టణ విద్యార్థులకు కూడా ప్రైవేట్, కార్పొరేట్ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుందని చెప్పారు.

దాతల సహకారంతో నిర్మించిన ఈ సదుపాయాలు సమాజం విద్యపై చూపుతున్న ఆసక్తికి నిదర్శనం అని పేర్కొన్నారు. విద్యార్థులు కృషి చేసి మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు, గ్రామానికి, జిల్లాకు గౌరవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణా దృక్పథం పెంపొందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే నాగరాజు సూచించారు.

దాతల సహకారం అమూల్యం. ప్రజా-ప్రభుత్వ భాగస్వామ్యంతోనే గ్రామీణ ప్రాంత విద్యా రంగం అభివృద్ధి చెందుతుంది. మా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రతి పాఠశాల, ప్రతి కాలేజీకి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను. విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా విద్యార్థుల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి" అని పేర్కొన్నారు...

"ఎస్పీ రూపేష్ ఐపీఎస్ చిన్నతనం నుంచే పేదరికాన్ని జయించి, కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్నారు. అటువంటి గొప్ప పదవిలో ఉన్నప్పటికీ తను చదివిన పాఠశాలకు తిరిగి వచ్చి సేవ చేయాలని అనుకోవడం ఆయనలోని గొప్ప గుణం. ఈ లక్షణాన్ని మీరందరూ అలవాటు చేసుకోవాలి. మీరు కూడా పెద్దవారిగా ఎదిగిన తర్వాత సమాజానికి తిరిగి సేవ చేయాలనే సంకల్పం కలిగి ఉండాలి" అని అన్నారు...

ఈ కార్యక్రమంలో దాతలు, పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# ఐమాస్క్ లైట్లు ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు



**నమస్తే హైదరాబాద్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని వంగాపహాడ్ గ్రామ సమీపంలోని హైవే దగ్గర మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్లు కొబ్బరికాయ కొట్టి స్విచ్ ఆన్ చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు...ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి



**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొని 218 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఐదు మందికి ఎల్ఓసి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదవాడి ఆరోగ్యానికి కూటమిప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లక్షల మందికి ఆర్థిక సహాయం చేస్తున్నామని చెప్పారు. కేవలం ఏడాదిలోనే 400 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించడం రికార్డ్ అని ఈ క్రెడిట్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుందని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిర్వీర్యమైందని రవికుమార్ తెలియజేశారు.

# అధ్వానంగా రోడ్లు.. మరమ్మత్తులు చేయాలని వినతి!



**నమస్తే హైదరాబాద్ :** వేటపాలెం లో ప్రధాన కూడలి నందు రోడ్ల పరిస్థితి అద్వానంగా మారాయి. రోడ్లపై ఎక్కడ చూసినా గుంటలుగా ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో ప్రమాదాల బారిన పడుతున్నామని పలువురు వాహన దారులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గుంటలుగా ఉన్న రోడ్లకు మరమ్మత్తులు చేయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# రక్తదానశిబిరాలు ఏర్పాటు అభినందనీయం ఏటుకూరి బ్రహ్మయ్య






**నమస్తే హైదరాబాద్ :** రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయటం అభినందనీయమని పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య శుక్రవారం అన్నారు ఈ సందర్భంగా పెదకూరపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ రక్తదానం మరొకరి ప్రాణాన్ని కాపాడుతుందని రక్తదాన దాతలు ప్రతి ఒక్కళ్ళు రక్తం ఇవ్వడానికి ముందుకు రావాలని అన్నారు స్థానిక శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సూచనతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో, తహసిల్దార్ ధనలక్ష్మి సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. తాసిల్దార్ మరియు డిప్యూటీ తాసిల్దార్ శ్యామల మాట్లాడుతూ రక్తదానం చేయటం వల్ల కొత్త రక్తం ఉత్పత్తి అవుతుందన్నారు యువత విద్యార్థులు ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండుసార్లు రక్తదానం చేయవచ్చునన్నారు. ఎంపీడీవో సోమయాజు మాట్లాడుతూ రక్తదానం చేయటం వల్ల ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి సహాయపడుతుందన్నారు. శిబిరంలో ఈవో పి ఆర్ డి శరత్, ఏపీఎం జయరావు, టిడిపి సీనియర్ నాయకులు మద్దినేని సత్యం, పాటిబండ్ల యోహాను, ఏటుకూరి సురేష్, కొండవీటి ప్రసాదు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ పి వెంకటేశ్వరరావు, యువ గళం కార్యకర్తలు పాల్గొన్నారు.

# మందు బాబులకు అడ్డాగా పార్క్?

**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని రామన్నపేట పంచాయతీ పరిధిలో రావూరిపేట లో ఉన్న పార్కు మందు బాబులకు అడ్డగా మారింది. పార్కులో ఎక్కడ చూసినా ముందు సేసాలే దర్శనమిస్తున్నాయి. పార్కు నందు సరైన పర్యవేక్షణ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని విమర్శలు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్నాయి. మరొకవైపు పార్కులో అపరశుభ్రతతో పాటు మొలవటంతో విష సర్పాల పట్ల భయంగా ఉందని పార్కు కు వచ్చే ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పార్కు ను సక్రమంగా చేపట్టాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.



# భవ్య హెల్త్ కేర్ సర్వీస్ నూతనంగా చేపట్టిన 104 సేవలపై దుర్గి మండల ప్రజల హర్షం

ఎంతగానో ఉపయోగం గా ఉంది అని ఇంట్లో మంచానికి పరిమితమైన రోగులకు అలాగే టౌన్ కి వెళ్లి మందులు తెచ్చుకోలేని పేద ప్రజలకు ఎంతగానో 104 సేవలు ఉపయోగపడుతున్నాయి అని తెలియజేస్తున్నారు.మరీ అవసరం ఐతే గాని ప్రాథమిక వైద్యశాల కు రోగులను పంపిస్తున్నారు తప్ప దాదాపు అన్ని రకాల వైద్య సేవలను 104 ద్వార అందిస్తున్నారని 104వాహనం లో అందిస్తున్న సేవలు పై గ్రామ ప్రజలు హర్షం వ్యక్త చేస్తున్నారు.మండలంలోని 11 గ్రామాలకు నెలలో 2 సార్లు తప్పక 104 వాహనం వెళ్లి అవసరం ఐన వారికీ నెలకి సరిపడా మందులు ఇస్తున్నారు అని గ్రామ ప్రజలు 104 సేవలను ఇంకా ఎవరికి అయినా తెలియకపోతే తెలిపి గ్రామ ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని 104 సిబ్బంది తెలియజేస్తున్నారు.ఇంకా ఏమైనా సమాచారం అవసరం అనుకొంటే గ్రామాలలో ఎ ఎన్ఎమ్ ని,ఆషా కార్యకర్తలను అడిగి తెలుసుకోవచ్చు అని సిబ్బంది తెలియజేస్తున్నారు.ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు 104 సేవలు ఎంతగానో ఆసరాగా ఉంటున్నాయి అని దుర్గి మండలంలోని పోలేపల్లి గ్రామం లో వెంకటరెడ్డి ,ఆత్మకూరు గ్రామం లో ఎమ్. పుల్లయ్య, ఓబులేసునిపల్లిలోని రామారావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# నేపాల్ సమస్యపట్ల నారా లోకేష్ స్పందన ఆదర్శనీయం మాగులూరి భానుప్రకాష్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పదవిని భాద్యతగా.. ప్రజా సమస్యల పరిష్కారమే తన ధర్మంగా భావించే నాయకులు అరుదు. దేశం కాని దేశంలో తెలుగు వారికీ పౌర,రక్షణ సమస్య తలెత్తిన వెంటనే స్పందించి వారిని సురక్షితంగా తీసుకువచ్చే ఏర్పాటు చేసిన యువ నేత, మంత్రి నారా లోకేష్ కు అభినందనలు. రాజకీయ నాయకులంటే కేవలం నాలుగు మాటలు, ఫోటోలు, ఫ్లెక్సీలకే పరిమితం కాక.. స్పందించి, అధికారుల సమన్వయము చేసుకుంటూ చేతల్లో ఫలితాలను చూపాలి. సెప్టెంబర్ ప్రారంభంలో నేపాల్‌లో పౌర అశాంతి మరియు నిరసనల మధ్య చిక్కుకున్న వందలాది మంది తెలుగు వారిని రక్షించే ప్రయత్నాలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సూచనతో మంత్రి నారా లోకేష్ తన కర్తవ్యాన్ని నిర్వహించి, వారిని ఆంధ్రరాష్ట్రానికి తీసుకురావటానికి అధికారులతో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుపుతూ, ఆందోళనకారుల నుండి ముప్పు పొంచివున్న నివేదిక రావడంతో కొన్ని కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి స్వదేశానికి సురక్షితంగా తీసుకువస్తున్నారు. వృత్తి, వ్యాపార, ఉపాధి రీత్యా ప్రపంచంలో విదేశాలలో నివసిస్తున్న ప్రవాసులను ఆపత్కాల సమయంలో చేయూత నందించి అండగా నిలవటం ప్రభుత్వ ధర్మం. ప్రవాస సోదరులందరి తరపున నారా లోకేష్ గారికి అభినందనలు, కృతజ్ఞతలు.

# సీఎం చంద్రబాబును కలిసిన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**భారత ఉప రాష్ట్రపతి గా సి.పి. రాధాకృష్ణన్ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం సందర్భంగా ఢిల్లీకి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడునిఒంగోలు పార్లమెంటు సభ్యుల మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి



**లింగసముద్రం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం, అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తోందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు గారు పేర్కొన్నారు...

లింగసముద్రం మండలం యర్రారెడ్డిపాలెం గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్ ను ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఊరి బాగుకోసం తన సొంత నిధులతో మంచినీటి ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేసిన దాత ఉప్పుటూరి కృష్ణను ఆయన ముందుగా అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్రాన్ని ఆర్థికంగా చిన్నాభిన్నం చేసి తన సొంత ప్రయోజనాలకు ముఖ్యమంత్రి పదవి వాడుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు... కానీ తమ ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర యువ నాయకులు మరియు మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారు యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రకాశం జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చెందిస్తానని చెప్పిన మాట ప్రకారం రామాయపట్నం, బిపిసిఎల్, ఇండోసోల్ భారీ పరిశ్రమల తో పాటు వాటి అనుబంధం పరిశ్రమలను మన నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్నారని వాటి ద్వారా మన నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు మంచి ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు.. రాష్ట్రంలో నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగాలను కల్పించటమే లక్ష్యంగా పనిచేస్తూ రాష్ట్రానికి భారీ పరిశ్రమలు పెట్టుబడులను తీసుకొచ్చేందుకు శ్రీ నారా లోకేష్ గారు కృషి చేస్తున్నారని తెలిపారు.కందుకూరు నియోజకవర్గ ప్రజలు తనను నమ్మి మంచి మెజార్టీతో దీవించారని, వారి ఆశలు, అభిప్రాయాలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే గారు తెలిపారు...నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి చొరవతో సోమశిల ఉత్తర కాల ద్వారా రాళ్లపాడు ప్రాజెక్టుకు సోమశిల నుంచి రావలసిన 1.5 టిఎంసి నీరు త్వరలో ప్రాజెక్టు చేరుతాయని రైతులకు ఎమ్మెల్యే గారు తెలిపారు.. గత ప్రభుత్వం చీకటి జీవోలతో ప్రజలకు తెలియకుండా పరిపాలన సాగించిందని దానిలో భాగంగానే గత ప్రభుత్వంలో 3 వేల ఎకరాలను జిందాల్ కంపెనీకి అప్పజెప్పినట్లు తెలిపారు... యర్రారెడ్డిపాలెం ప్రజలకు ఎటువంటి కష్టం రాకుండా చూసుకునేందుకు తానున్నానని ప్రజలకు ఎమ్మెల్యే గారు భరోసా ఇచ్చారు.ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి గ్రామస్తులు, మహిళలు పార్టీ నాయకులు, కార్యకర్తలు రథంపై ఊరేగిస్తూ ఘన స్వాగతం పలికారు... ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, పార్టీ నాయకులు ప్రసాద్ నారిబోయిన నారాయణ, మధు, కిలారి కొండయ్య, అడపా రంగయ్య, బోయిళ్ళ కొండప నాయుడు, అడపా నరసయ్య, నీలం బ్రహ్మారెడ్డి, జంపాల శివ, గొర్రెపాటి సాంబయ్య, కిలారి వెంకటేశ్వర్లు మద్దెల రామారావు, ముత్తులూరి సుధాకర్, బండ్లమూడి రామయ్య మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతను పాటించాలి..



**వలేటివారిపాలెం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పోకూరు గ్రామంలో హెల్త్ సూపెర్వైజర్ కె. పద్మావతి ఇంటింటా జ్వరాలు , లార్వా సర్వే జరిగే రెండు టీం లను శుక్రవారం పరిశీలించారు . దోమలు నిల్వ ఉన్న నీటిలోనే గుడ్లు పెడతాయని వాటిని ఎబేట్ ద్వారా లార్వాదశలోనే తొలగించాలని తద్వారా దోమల అభివృద్ధి చెందకుండా ఉంటాయని తెలిపారు . ముఖ్యంగా ఈ సీజనల్ వ్యాధులలోప్రధానంగా సాధారణ జ్వరాలు, జలుబు , మరియు దగ్గు వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రపరచుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు .ముఖ్యంగా పాత టైర్లు ,కొబ్బరి బోండాలు, పాత తొట్లు , వంటివి ఇంటి పరిసరాలలో లేకుండా చూసుకోవాలని తెలిపారు , ఈ జ్వరాలు,లార్వా సర్వే కార్యక్రమంలో , హెల్త్ అసిస్టెంట్ . శ్రీనివాసులు , ఏ ఎన్ ఎం డి.బాలకొటమ్మ , ఎం ఎల్ హెచ్ ఎల్ శాంతి , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరేడు భూసేకరణ పరిహారం మరో విడత రూ.29.57 కోట్లు విడుదల

**ఉలవపాడు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**మండలం లోని కరేడు గ్రామంలో కొనసాగుతున్న భూసేకరణలో మూడో విడతగా 38 మంది రైతులకు సంబంధించిన 136.62 ఎకరాలకు రూ.29.57 కోట్లు పరిహారం జిల్లా కలెక్టర్ విడుదల చేసారు.. ఇప్పటికే రెండు విడతలుగా జరిగిన చెల్లింపులతో కలిపి 139 మంది రైతులకు సంబంధించిన 293.4 ఎకరాలకు మొత్తం రూ. 62.38 కోట్లు రైతులకు చెల్లించారు.తాజాగా ఇవాళ విడదల చేసిన రూ.29.57 కోట్లు రైతులకు సంబంధించిన బ్యాంకు ఖాతాల్లో జమ చేసారు.పారిశ్రామిక అభివృద్ధి కోసం కరేడు ప్రాంతంలో ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ ప్రక్రియకు రైతుల నుంచి సానుకూల స్పందన లభిస్తోంది. భూసేకరణపై మొదట్లో రైతుల నుంచి అనేక సందేహాలు వ్యక్తం కావడంతో జిల్లా కలెక్టర్ నేరుగా రైతులతో మాట్లాడి వారి అనుమానాలు నివృత్తి చేసారు.దీంతో ప్రభుత్వం చేపట్టిన భూసేకరణకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సుమారు 635 మంది రైతులు తమ 1265 ఎకరాల భూములకు సంబంధించి అంగీకార పత్రాలను అందించారు. వీరికి నష్టపరిహారాన్ని చెల్లించేందుకు జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది.. ఇందులో భాగంగా ప్రతి ఎకరానికి రూ.20 లక్షల చొప్పున ( ఉద్యాన పంటలకు అదనంగా) ఓకేసారి మొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసే విధంగా కార్యాచరణ రూపొందించారు.ఈ మేరకు ఇప్పటి వరకూ మూడు విడతలుగా నష్టపరిహారం విడుదల చేసారు... అంగీకార పత్రాలను అందించిన రైతులకు త్వరితగతిన నష్టపరిహారం ఏక మొత్తంలో జమ చేసేలా చర్యలు చేపట్టారు... అంగీకార పత్రాలకు సమర్పించిన రైతులకు సంబంధించిన భూముల సర్వే, డాక్యుమెంట్ వెరిఫికేషన్ త్వరితగతిన చేపట్టామని, పూర్తయిన వెంటనే పరిహారం చెల్లింపు పూర్తి చేయనున్నట్లు భూసేకరణ అధికారులు స్పష్టం చేసారు.భూసేరణ , నష్టపరిహారం విషయంలో రైతులకు ఎలాంటి సందేహాలు, అనుమానాలున్నా అధికారులతో నేరుగా సంప్రదించాలని, ఎలాంటి అపోహలు, ప్రచారాలను నమ్మవద్దని అధిరారులు సూచిస్తున్నారు.. రైతులకు అన్ని విధాలుగా సహకారం అందించి , త్వరితగతిన భూసేకరణ పూర్తి చేసేందుకు మండల కేంద్రమైన ఉలవపాడులో ప్రత్యేక భూసేకరణ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# మార్కాపురం లో విద్యార్థుల ఆందోళన




**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా...**మార్కాపురం లోని డిగ్రీ కళాశాలాల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని సబ్ కలెక్టర్ కార్యాలయంలో విద్యార్థుల నిరసన వ్యక్తం చేసిన పలు కళాశాల విద్యార్థులు.ప్రభుత్వం ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో యాజమాన్యాలు తమపై ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు.అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఏవోను కలిసి తమ సమస్యల వినతి పత్రాన్ని అందజేసిన విద్యార్థులు అధికారులు విద్యార్థుల పట్ల ఎలా వహిస్తారో వేచి చూడాల్సిందే...

# రైతులకు రసీదులు ఇవ్వకపోతే కఠిన చర్యలు

**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** పట్టణము లోని శ్రీ అన్నదాత సీడ్స్ విత్తనాల దుకాణం ను మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం ఆకస్మికంగా తనిఖీ చేసి రూ 2 .24 లక్షల వేల వివిధ రకాల విత్తనాల అమ్మకాల నిలుపుదల నోటీసు జారీ చేశారు. విత్తన లైసెన్స్ పునరుద్ధరించుట, ధరల పట్టికను ప్రదర్శించకపోవడం మరియు రైతులకు కొనుగోలు రశీదులు ఇవ్వకపోవడం లాంటివి గుర్తించి ఆయా లోపాలను సరిచేసుకోవాలని సూచించారు. లేని పక్షంలో లైసెన్స్ ను రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొనుగోలు రసీదులు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా రశీదులు ఇవ్వకపోతే తమ దృష్టికి తీసుకురావాలని అలాంటి వారిపై కఠిన చర్యలను తీసుకుంటామని తెలిపారు.



# వైస్సార్సీపీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేయండి

## నియోజకవర్గాల పరిశీలకుడు ముక్తేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ :** వైస్సార్సీపీ శ్రేణులు నూతన ఉత్సాహంతో పని చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, గోపాలపురం, రాజమహేంద్రవరం సిటీ అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకుడు అద్దంకి ముక్తేశ్వర రావు పిలుపునిచ్చారు. గురువారం అనపర్తి నియోజకవర్గం సంపర గ్రామంలో ఇటీవల రెండు అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకుడిగా నిమితులైన ఆయనను వైఎస్సార్ సీపీ శ్రేణులు సత్కరించారు.
ఈ సందర్భంగా ముక్తేశ్వరరావు మాట్లాడుతూ తనను రెండు అసెంబ్లీ నియోజకవర్గాల పరిశీలకుడిగా నియమించిన పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, తన నియామకానికి కృషి చేసిన నియోజక వర్గ కో ఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
రాష్ట్రంలో అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం పాలనలో ఘోరంగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు.
పార్టీ శ్రేణులు నూతన ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కష్టపడి పనిచేసే నాయకులకు సముచిత స్థానం ఉంటుందన్నారు. వైఎస్సార్ సీపీ అధినేత జగన్మోహన్రెడ్డిని మళ్లీ సీఎం చేసే వరకూ కష్టపడి పనిచేస్తానని ప్రకటిం చారు.
ఈ కార్యక్రమంలో గుత్తుల రమణ, సాంబత్తుల చంటి, నాగమల్ల వీరభద్రం, కర్రి శ్రీ వెంకట్ రెడ్డి, మండ రాజారెడ్డి, కోసూరు వాసు, నల్లమిల్లి విజయ్,పేపకాయల వెంకటరమణ, మేడపాడు తాతారెడ్డి, కరెడ్ల ఎంకన్న బాబు, మర్ని కామరాజ్ చౌదరి, కాకర సాయిబాబు, వాసంశెట్టి మాధవ, సమ్మంగి దుర్గాప్రసాద్, చందాల వెంకటరమణ , సుందరపల్లి వీరభద్రమ్, కురుపూడి సత్యనారాయణ, దోకూబుర్ర కృష్ణ, కొటికలపూడి గణేష్, గంగ మల్ల సుబ్రహ్మణ్యం,గుండా ఈశ్వరరావు,పెండెం కృష్ణ,కర్రి సత్యనారాయణ,పెమ్మాది వీరబాబు, వీర్రేడ్డి, శ్రీనివాస్ రెడ్డి,సోషల్ మీడియా వేణు,కొప్పిసెట్టి వీర శంకర్,పేమ్మొదు పోయిన గోవిందరాజు, చిట్టూరు సత్తిబాబు, మేడిశెట్టి సత్తిబాబు,కాదా వెంకటరమణ, కట్ట వెంకటరమణ, నాగరాజు, ఏలేటి రాజు, మిరియాల శీను, కట్టా రమణ,జాన్ ప్రసాద్, బుద్దాల శ్రీను,నాయుడు,బుజ్జి,బేబీ తదితరులు వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




**నమస్తే హైదరాబాద్ :** ఎస్సైగా ఉద్యోగొన్నతి పై గుంటూరు జిల్లాకు వెళ్లిన ఏఎస్ఐ శ్రీనివాస్ ,ని సన్మానిస్తున్న మార్కాపురం రూరల్ ఎస్సై, అంకమ్మరావు పోలీస్ సిబ్బంది..

# ఎమ్మెల్యే ఇంటూరి సమక్షంలో 20 కుటుంబాలు టీడీపీలో చేరిక.. ఎమ్మెల్యే ఇంటూరి

**నమస్తే హైదరాబాద్ :**, ,కందుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో లింగసముద్రం మండలం తిమ్మారెడ్డిపాలెం గ్రామానికి చెందిన 20 బీసీ కుటుంబాలు గురువారం రాత్రి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయన కొత్తగా చేరిన కుటుంబాలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సుముచిత స్థానం కల్పిస్తాం. పాత, కొత్త నాయకులు అందరూ కలసి కందుకూరు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలనిఆయన తెలియ జేశారు.పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వారి నాయకత్వంలో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.పార్టీలో చేరిన కుటుంబాల వివరాలు.నాగులూరి బద్రి, చిన గంగయ్య, చిరంజీవి, రామయ్య, యేబు నల్లగట్ల కోటయ్య , ఏసు, పోలయ్య, నాగేష్, శివ, గణేష్, ప్రసాద్ నాగులూరి ధనమ్మ... ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, నీలం బ్రహ్మారెడ్డి, పొలిమేర చిన్న నాగిరెడ్డి, మాల్యాద్రి, ఓబుల్ రెడ్డి, ఆవుల మహేష్, పెద్దిరెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డిని కలిసిన జనసేన నాయకులు



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ లో రాష్ట్ర మాజీ మంత్రి జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసులురెడ్డిని ఆయన నివాసంలో ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ , కందుకూరు టౌన్ జనసేన పార్టీ నాయకులు దారం పవన్ కుమార్ , పొన్నలూరు మండలం జనసేన పార్టీ నాయకులు పత్తిపాటి మాధవరావు లు మర్యాదపూర్వకంగా కలిశారు. కొండేపి నియోజకవర్గంలో ఉన్నటువంటి సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలు జనసేన పార్టీ గురించి మనోజ్ కుమార్ వివరించారు.
కొండేపి నియోజకవర్గంలో గ్రామస్థాయి నుండి పార్టీ అభివృద్ధి, క్రియాశీల మెంబర్షిప్, భవిష్యత్తులో జనసేన పార్టీ ఎదుగుదల, చేయబోయే కార్యక్రమాలు మొదలైన వాటి గురించి వివరించి దిశా నిర్దేశం సలహాలు సూచనలు బాలినేని శ్రీనివాసులురెడ్డి గారు మనోజ్ కుమార్ కి ఇవ్వడం జరిగింది. అతి తొందరలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి గ్రామస్థాయి నుండి పార్టీని అభివృద్ధి చేస్తాను అని బాలినేని శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు.

# పొగాకు నారుమళ్ల పెంపకంలో జాగ్రత్తలు పాటించాలి... ఏ ఎస్ బి. చంద్ర శేఖర్



**నమస్తే హైదరాబాద్ :** పొగాకు నారుమడులు పెంచే యజమానులు తగిన జాగ్రత్తలు పాటించాలని కందుకూరు రెండవ వేలం నిర్వహణాధికారి బి చంద్ర శేఖర్ తెలియజేశారు. ఆయనతోపాటు ఎస్జీవో రాజ్ గోపాల్ తో కలిసి మండలంలోని అయ్యవారిపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన నారుమళ్లను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ నీటి వనరులున్న నేలల్లో మాత్రమే పెంపకం చేపట్టాలన్నారు. నారుమళ్లకు మధ్యలో సుమారు 30 సెంటీ మీటర్ల వెడల్పు ఉండాలన్నారు. 10 మీటర్ల వెడల్పుగల నారుమడిలో ముందుగా 50 గ్రాములు ఆమ్మోనియం సల్ఫేట్, 50గ్రాములు పొటాషియం సల్ఫేట్, 100గ్రాముల డోలామైట్ వేయాలని సూచించారు. ముందుగా నత్రజని వేయకూడదన్నారు. నారు మొలకెత్తిన వారంరోజుల నుంచి ఐదురోజుల వ్యవధిలో రెండసార్లు 50గ్రాములు అమ్మోనియం సల్ఫేట్, 25గ్రాముల పొటాషియం సల్ఫేట్ వేయాలని సూచించారు. పెరుగుదలను బట్టి ఎరువులు వాడాలన్నారు. పొగాకునారు పెంచే యజమానులు పొగాకు బోర్డ్ లో రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. అన్ అనంతరం సీటీఆర్ ఐ సంస్థ విత్తనాలు సరఫరా చేస్తుందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు మాత్రమే నారు అమ్మాలని ఆదేశించారు.

# లార్వా సర్వే కార్యక్రమం





**నమస్తే హైదరాబాద్ :** మండలం లోని మాచవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల బీసీ కాలనీ మరియు ఎస్సీ కాలనీ లలో కీటక జనిత వ్యాధులను నియంత్రిచుట కొరకు ఇంటింటా ఫీవర్ లార్వా సర్వే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై . నీరజ ఆధ్వర్యంలో నిర్వహించడం అయినది . ముఖ్యంగా కాలాను గుణంగా వచ్చే వ్యాధులైన జలుబు , దగ్గు , జ్వరాలు అక్కడక్కడ వస్తున్నందున నీటి తొట్లు , కుళాయి గుంతలు , రోళ్లు, పాత టైర్లు , ఖాళీ కొబ్బరి బొండాలు , నిల్వ ఉన్న నీటి వస్తువులు ఇంటి ముందు పరిసర ప్రాంతాలలో తొలగించుకోవాలని ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తల ద్వారా లార్వా సర్వే మరియు అవగాహన చేయించారు . మాచవరం వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ రాకేష్ కుమార్ మాట్లాడుతూ వైరల్ ఫ్లూ వ్యాధులైన సాధారణ జలుబు దగ్గు జ్వరం తరచూ వస్తున్నాయి చికిత్స తీసుకుంటే మూడు నుండి ఐదు రోజులలో తగ్గుతున్నాయని ముఖ్యంగా కమ్యూనిటీ స్ప్రెడ్ అయినందున అందరూ కాచి చల్లార్చిన నీరు త్రాగాలని , ఒకే చోట ఎక్కువమంది ఉన్నా కూడ ఒకరి నుండి ఒకరికి ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉందని వ్యక్తిగతంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ యూనిట్ ఆఫీసర్ ఎస్. సి. హెచ్ రామారావు , డీపీఎంఓ కే.వెంకటేశ్వర్లు , హెల్త్ సూపర్వైజర్ యం. శ్రీనివాసరావు , టీబి సూపర్వైజర్ కే. శ్రీమన్నారాయణ , హెల్త్ అసిస్టెంట్ ఐ. శ్రీధర్ బాబు , ఎమ్. ఎల్ .హెచ్ .పి రమ్య , ఏఎన్ఎం లు మంజుల , గీత , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# అసహనానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి :అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి

**నమస్తే హైదరాబాద్ :** అనపర్తి ఎమ్మెల్యే కార్యాలయంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పత్రికా సమావేశం లో మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ
గతం నుంచి కూడా చంద్రబాబు నాయుడు ఈనాడు లోకేష్ ఎక్కడైనా తెలుగువారికి ఆపదవస్తే వారిని రక్షించి తీసుకురావడమే ధ్యేయంగా పనిచేయడం జరిగింది. గతంలో ఉత్తరాదిన వరదల్లో అనేకమంది తెలుగువారు చిక్కుకున్నప్పుడు వారిని తీసుకురావడం జరిగింది.
అధికారంలో ఉన్నప్పుడైనా, అధికారం లేనప్పుడు అయినా చంద్రబాబు నాయుడు ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేసి వారిని తీసుకురావడానికి పంపించి స్వయంగా పర్యవేక్షించి వారిని సురక్షితంగా తీసుకురావడం జరిగింది.
అదేవిధంగా ఈ నాడు లోకేష్ అదే ఒరవడిని కొనసాగిస్తూ మొన్న నేపాల్లో అల్లర్లు లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా తీసుకురావడం జరిగింది. కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సమన్వయ%శీ% పాటిస్తూ, ఎటువంటి ఇబ్బంది లేకుండా ఫార్మాలిటీస్ కూడా లేకుండా విశాఖపట్నం చేర్చడం జరిగింది. దీనికి అందరూ చాలా ఆనందిస్తూ ఉన్నారు.%
%ఏదైతే హామీలు ఎన్నికల సమయంలో ఇచ్చామో ఆ హామీలను నెరవేర్చాం వాటిని అద్భుతంగా అమలు చేశామని ప్రజలకు తెలియజెప్పడం కోసం మేము కార్యక్రమం పెడితే ఆ కార్యక్రమం అత్యంత విజయవంతంగా జరిగితే, దానికి అసూయాను వ్యక్తం చేసిన జగన్మోహన్ రెడ్డి తీరు అందరూ అసహ్యించుకునే పరిస్థితి వచ్చింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి గురించి వాడిన పదజాలం కాని,వ్యవసాయ శాఖ మంత్రి పై వాడిన పదజాలం గానీ, లేదా ఇవాళ మెడికల్ కాలేజీ ల కోసం ఎవరైతే మెడికల్ కాలేజీలో ఇన్ఫోర్ స్ట్రక్చర్ ప్రొవైడ్ చేయాలని ముందుకు వచ్చిన వారిని ఉద్దేశించి మాట్లాడిన తీరు కానీ జగన్మోహన్ రెడ్డి ని అసహనానికి బ్రాండ్ అంబాసిడర్ గా చూపిస్తుంది,



జగన్మోహన్ రెడ్డి ఒకటి గమనించాల్సి ఉంది వై నాట్ 175 అని 11 రెడ్డి కి దిగిపోయారు. ఇటువంటి చేష్టల వల్ల జీరో రెడ్డి గా మిగిలిపోతున్నారు. భవిష్యత్తులో ఇప్పటికే ప్రజలు మీ అహంకారాన్ని చూసి 11 కు తీసుకొచ్చారు. ఇవాళ ప్రతిపక్షంలో కూర్చున్నప్పుడు ఏదైనా ఒక నాయకుడు పార్టీ ఎందుకు ప్రతిపక్షంలోకి వెళ్ళింది మనల్ని ఎందుకు ఓడించారు అనే దాని పైన ఆత్మ పరిశీలన చేసుకుంటారు.కానీ ఆ విషయాన్ని పక్కనపెట్టి రాబోయే మూడున్నర సంవత్సరాల తర్వాత వస్తాను మీ అందరి అంతు చూస్తాను, మీ అందరిని ఇబ్బంది పెడతాను, కాంట్రాక్టులను రద్దు చేస్తాను,ఎగుమతులను రద్దు చేస్తాను ఈ విధమైన బెదిరింపు ధోరణికి దిగినప్పుడు ప్రజలు మిమ్మల్ని శాశ్వతంగా విస్మరిస్తారు ముఖ్యమంత్రి గారి పట్ల మాట్లాడిన మాటలను తక్షణమే వెనక్కి తీసుకోమని,క్షమాపణ చెప్పమని అనపర్తి నియోజవర్గం కూటమి తరుపున డిమాండ్ చేస్తున్నట్లు రామకృష్ణారెడ్డి తెలిపారు.

# పరిశోధన అనేది శాస్త్రీయ విధానంలో నిర్వహిస్తేనే సత్ఫలితాలు

## ఏ.కే.యూ. ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి

**నమస్తే హైదరాబాద్ :** బోధనాంశాలతో సంబంధం లేకుండా పరిశోధకులు తమ పరిశోధనలను శాస్త్రీయ విధానంలో నిర్వహించినపుడు మాత్రమే అత్యుత్తమ ఫలితాలను పొందవచ్చునని, ఈ విషయాన్ని ప్రతి ఒక్క పరిశోధకుడు తప్పకుండా దృష్టిలో ఉంచుకొని పరిశోధన విషయంలో ముందుకు సాగాలని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్సిటీ లోగల సమావేశపు హాలులో శుక్రవారం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో " పరిశోధనా విధానంలో ప్రాథమిక అంశాలు – పరిశోధకుల పాత్ర " అనే అంశము మీద ఒక రోజు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏ.కే.యూ. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలామణి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ నందు గత సంవత్సరం జరిగిన ఆర్ సెట్ ద్వారా వివిధ సబ్జెక్టులలో 52మంది పరిశోధకులు జాయిన్ కావడం జరిగిందని వీరి కోసం 34మంది పరిశోధన పర్యవేక్షకులు(గైడ్లు)ను నియమించడం జరిగిందని అన్నారు. ఏ.కే.యూ. తరుపున తొలి బ్యాచ్ పరిశోధకులకు ఈ సమావేశం నిర్వహించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి తన సుదీర్ఘ ప్రసంగంలో ' శాస్త్రీయ పరిశోధనలో సిద్ధాంతాలు – సామాజిక శాస్త్ర పరిశోధన, పరిశోధనలో సైన్స్ యొక్క ప్రాథమిక అంచనాలు, పరిశోధనలో సానుకూలత, పరిశోధనలో సామాజిక దృగ్విషయాలు,పరిశోధనలో కారణాల విశ్లేషణ' తదితర అంశాలపై ఉదాహరణలతో కూడిన విశ్లేషణాత్మకమైన సందేశాన్ని ఇచ్చారు.పరిశోధన అంటేనే ఏదో ఒక నూతన విషయాన్ని అన్వేషించడమని, ఇందులో భాగంగా పరిశోధలో శాస్త్రీయ పద్ధతిని 16,17వ శతాబ్దాల కాలంలోనే ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అంతేకాకుండా పరిశోధనా విధానం అనేది శాస్త్రీయ దృక్పథంతోనే కొనసాగించాల్సి ఉంటుందని, అందుకు అనుగుణంగా నేటి పరిశోధకులు సమాచార సేకరణకు ఉపక్రమించ వలసిన ఆవశ్యకతపై ప్రొఫెసర్ మూర్తి పరిశోధకులకు పలు మెళకువలను,సూచనలను అందించారు.

# సినిమా



## చేసింది తక్కువ సినిమాలే.. ఎక్కువ అవార్డ్స్ కొట్టేసింది..

సాధారణంగా సినీరంగంలో స్టార్ డమ్ సంపాదించుకున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. కానీ వారికి లభించే సరైన గుర్తింపు మాత్రం అవార్డులే. సౌత్ ఇండస్ట్రీలో గ్లామర్ బ్యూటీలుగా కొనసాగుతున్న చాలా మంది ఇప్పుడు ఒక్కో సినిమాకు కోట్లలో పారితోషికం తీసుకుంటున్నారు. కానీ అందరికి మించిన ఎక్కువ అవార్డ్స్ తీసుకున్న హీరోయిన్ ఒకరు ఉన్నారు. ఆమె సినిమాల్లోకి అడుగుపెట్టి దాదాపు 10 సంవత్సరాలు అవుతుంది. అలాగే ఇప్పటివరకు 15 సినిమాల్లోనే నటించింది. కానీ అంతకు మించిన అవార్డులు గెలుచుకుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ?ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.10 కోట్లకు పైగా పారితోషికం తీసుకుంటుంది. గ్లామర్ షోకు దూరంగా ఉంటూనే స్టార్ హీరోయిన్లకు గట్టిపోటినిచ్చింది. ఇంతకీ ఆమె ఎవరంటే.. తను మరెవరో కాదండి.. హీరోయిన్ సాయి పల్లవి.ప్రేమమ్ సినిమాతో మలయాళీ చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టింది. అంతకు ముందు కొన్ని సినిమాల్లో సైడ్ డ్యాన్సర్ గా పనిచేసింది. ప్రేమమ్ సినిమాతో సౌత్ ఇండస్ట్రీలో సెన్సేషన్ గా మారింది. ఆ తర్వాత తెలుగు ఫిదా సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో అనేక చిత్రాల్లో నటించి మెప్పించింది. పది సంవత్సరాల్లో దాదాపు 15 సినిమాల్లో నటించింది. గ్లామర్ షోకు దూరంగా ఉంటూ నటన ప్రాధాన్యత ఉన్న చిత్రాలను మాత్రమే ఎంపిక చేసుకుంటుంది.ఇప్పటివరకు ఈ అమ్మడు దాదాపు 47 సార్లు అవార్డులకు నామినేట్ అయి మొత్తం 28 అవార్డ్స్ సొంతం చేసుకుంది. ఇక నయనతార తొలి పదేళ్లలో కేవలం 15 అవార్డ్స్.. త్రిష తొలి పదేళ్లలో 19 మాత్రమే గెలుచుకుంది. సాయి పల్లవి ఆరు సార్లు ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్ గెలుచుకుంది. ప్రేమమ్, ఫిదా, లవ్ స్టోరీ, శ్యామ్ సింగరాయ్, విరాటపర్వం, గార్గి చిత్రాలకు ఫిల్మ్ ఫేర్ అవార్డ్ అందుకుంది. ప్రేమమ్, లవ్ స్టోరీ, అమరన్ చిత్రాలకు మూడు సార్లు సైమా అవార్డ్స్ అందుకుంది. అలాగే రెండు ఆనంద వికటన్, రెండు ఆసియా నెట్ అవార్డ్స్, చెన్నై అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో రెండు అవార్డ్స్ గెలుచుకుంది.





## బీర్ తాగితే కిడ్నీలో రాళ్లు కరిగిపోతాయా..? అసలు నిజం తెలిస్తే అవాక్కే..

కిడ్నీలో రాళ్ల గురించి ప్రజలలో చాలా అపోహలు ఉన్నాయి. ముఖ్యంగా బీరు తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయనే నమ్మకం చాలామందిలో ఉంది. కిడ్నీలో రాళ్లను వైద్య పరిభాషలో నెఫ్రోలిథియాసిస్ అంటారు. ఇవి సాధారణంగా మూత్రపిండాల లోపల చిన్న ముక్కలు పేరుకుపోవడం వల్ల ఏర్పడతాయి. కాల్షియం, యూరిక్ యాసిడ్, ఇతర మినరల్స్ మూత్రపిండాలలో కలిసి స్ఫటికాలుగా మారి రాళ్లుగా గట్టిపడతాయి.కిడ్నీలో రాళ్లకు ప్రధాన కారణాలు:

శరీరంలో నీటి శాతం తగ్గినప్పుడు మూత్రం చిక్కగా మారుతుంది. ఇది మినరల్స్, లవణాలు గట్టిపడి రాళ్లుగా మారడానికి దారితీస్తుంది. కొన్ని రకాల కిడ్నీలో రాళ్ళు జన్యుపరంగా కూడా వంశపారంపర్యంగా వస్తాయి. ఆక్సలేట్లు, సోడియం, యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కూడా రాళ్లు ఏర్పడతాయి.

బీర్ %-% కిడ్నీ రాళ్ల మధ్య సంబంధం

చాలామంది బీరు తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయని నమ్ముతారు. కానీ ఇది ఒక అపోహ మాత్రమే. సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలోని నెఫ్రాలజీ విభాగం హెడ్ ప్రొఫెసర్ డా. హిమాన్షు వర్మ ప్రకారం.. బీరు తాగడం వల్ల మూత్ర ఉత్పత్తి పెరుగుతుంది. దీని వల్ల తరచుగా మూత్రం వస్తుంది. ఈ ప్రక్రియలో ఐదు మిల్లీమీటర్ల కన్నా చిన్న రాళ్ళు మూత్రం ద్వారా బయటకు పోవచ్చు. బీరులో రాళ్లను కరిగించే లేదా తొలగించే రసాయనాలు ఏవీ ఉండవు. ఎక్కువ నీళ్లు తాగినా కూడా చిన్న రాళ్లు బయటకు వచ్చే అవకాశం ఉంది. బీరు తాగడం వల్ల డీహైడ్రేషన్ పెరిగే ప్రమాదం ఉంది. బీరు, మద్యం, కూల్ డ్రింక్స్ శరీరాన్ని డీహైడ్రేట్ చేస్తాయి. దీర్ఘకాలంలో ఇది కొత్త రాళ్లు ఏర్పడటానికి కారణం కావచ్చు. కాబట్టి, బీరు తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయనే నమ్మకం పూర్తిగా తప్పు. ఇలాంటి నమ్మకాలను నమ్మకుండా, సరైన వైద్య సలహా తీసుకోవడం అవసరం.కిడ్నీలో రాళ్లను ఎలా తొలగించాలి?

కిడ్నీలో రాళ్ల పరిమాణం ఇసుక రేణువుల నుండి గోల్ఫ్ బాల్ వరకు మారుతుంది. కొన్నిసార్లు ఇవి మూత్ర నాళంలో చిక్కుకుపోయి తీవ్రమైన నొప్పికి కారణమవుతాయి.



## ఉదయం నిద్ర లేవగానే అలా అనిపిస్తుందా..? ఇలా చేస్తే ప్రాబ్లమ్ సాల్వ్..

ఉదయం నిద్రలేవగానే కడుపు ఉబ్బరంగా, భారంగా అనిపిస్తుందా..? ఈ సమస్య మీకు మాత్రమే కాదు, చాలామందికి సర్వసాధారణంగా మారింది. ఆధునిక జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం దీనికి ప్రధాన కారణాలు. రాత్రిపూట భారీ భోజనం చేయడం వల్ల గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. కొంతమంది ఈ సమస్యలకు మందులపై ఆధారపడతారు. కానీ అవి దీర్ఘకాలంలో ఆరోగ్యానికి హాని కలిగించవచ్చు. అటువంటి పరిస్థితుల్లో కొన్ని సహజ పద్ధతులను అనుసరించడం వల్ల సులభంగా ఉపశమనం పొందవచ్చు.గ్యాస్ ఎందుకు వస్తుంది?

మన జీర్ణవ్యవస్థలో కార్బోహైడ్రేట్లు, చక్కెర, ఫైబర్ వంటి పదార్థాలు పూర్తిగా జీర్ణం కానప్పుడు, అవి పెద్ద ప్రేగులోకి చేరుకుంటాయి. అక్కడ ఉన్న బ్యాక్టీరియా వాటిని విచ్ఛిన్నం చేసేటప్పుడు గ్యాస్ ఏర్పడుతుంది. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఇతర ఆరోగ్య సమస్యలు రావొచ్చు.

గ్యాస్ సమస్యల నివారణకు 4 సులభమైన మార్గాలు:

ఉదయం వేడినీరు: మీకు గ్యాస్ సమస్యలు ఎక్కువగా ఉంటే ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు వేడినీరు తాగండి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, కడుపు తేలికపడటానికి సహాయపడుతుంది. కావాలంటే నిమ్మరసం కలిపి తాగితే శరీరం నుండి అదనపు సోడియం బయటకు వెళ్తుంది.తేలికైన ఆహారం: రాత్రిపూట భారీ భోజనం గ్యాస్, ఉబ్బరానికి ప్రధాన కారణం. కాబట్టి రాత్రి తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని మాత్రమే తినడానికి ప్రయత్నించండి. ఇలా చేయడం వల్ల ఉదయం కడుపు తేలికగా ఉంటుంది.

హెర్బల్ టీ : పుదీనా, అల్లం, మెంతులతో చేసిన టీ తాగడం వల్ల గ్యాస్ నుండి త్వరగా ఉపశమనం లభిస్తుంది. ఈ పదార్థాలు జీర్ణవ్యవస్థలోని కండరాలను సడలించి, గ్యాస్ సులభంగా బయటకు వెళ్లేందుకు సహాయపడతాయి.

ఉదర మసాజ్: కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యల నుండి ఉపశమనం కోసం సున్నితంగా ఉదర మసాజ్ చేసుకోవచ్చు. చేతితో వృత్తాకార కదలికలో బొడ్డు చుట్టూ మసాజ్ చేయడం వల్ల గ్యాస్ బయటకు వెళ్లి కడుపు తేలికగా అనిపిస్తుంది.

ఈ సహజ పద్ధతులను మీ దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే, గ్యాస్ సమస్యల నుండి దూరంగా ఉండవచ్చు. ఏదైనా ఆరోగ్య సమస్య తీవ్రంగా ఉంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## ఏడాది తర్వాత భారత్, పాకిస్తాన్ పోరు.. ఆన్‌లైన్ స్ట్రీమింగ్‌ను ఎప్పుడు, ఎక్కడ చూడాలంటే?

ఆసియా కప్ 2025లో భారత క్రికెట్ జట్టు తన రెండవ మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో తలపడనుంది. రెండు జట్లు గ్రూప్ ఏలో ఉన్నాయి. ఇది రెండు జట్లకు రెండవ మ్యాచ్. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా తన మొదటి మ్యాచ్‌ను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (%ఖూాజు%)తో ఆడింది. ఈ మ్యాచ్‌లో టీం ఇండియా 9 వికెట్ల తేడాతో గెలిచింది. పాకిస్తాన్ తొలి మ్యాచ్ ఒమన్‌తో జరిగింది. ఇప్పుడు ఈ గ్రూప్‌లోని రెండు బలమైన జట్లు ముఖాముఖిగా తలపడుతున్నాయి. ఈ టోర్నమెంట్‌లో ఈ రెండింటి మధ్య 3 సార్లు ఘర్షణ జరగవచ్చు. ఆ సిరీస్‌లో ఇది మొదటి మ్యాచ్ అవుతుంది.ప్రస్తుత టీ20 ప్రపంచ ఛాంపియన్ టీం ఇండియా, పాకిస్తాన్ మధ్య ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం తర్వాత టీ20 మ్యాచ్ జరుగుతోంది. అంతకుముందు ఇరుజట్లు టీ20 ప్రపంచ కప్ 2024లో ఎదుర్కొన్నాయి. ఇందులో భారత జట్టు గెలిచింది. అదే సమయంలో ఇరుజట్ల తదుపరి మ్యాచ్ ఛాంపియన్స్ ట్రోఫీలో జరిగిన వన్డే ఫార్మాట్‌లో జరిగింది. ఊహించినట్లుగానే, భారత జట్టు ఆ మ్యాచ్‌ను కూడా గెలిచింది. ఇప్పుడు మరోసారి ఈ రెండు జట్లు ముఖాముఖిగా తలపడ్డాయి. అభిమానులు ఈ మ్యాచ్ కోసం ఎదురు చూస్తున్నారు. కానీ, మీరు ఈ మ్యాచ్‌ను ఎప్పుడు, ఎలా చూడవచ్చు? దీని గురించి పూర్తి సమాచారం ఇప్పుడు తెలుసుకుందాం..భారత్ వర్సెస్



పాకిస్తాన్ మ్యాచ్ ఏ రోజు జరుగుతుంది?

ఆసియా కప్ 2025లో భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ సెప్టెంబర్ 14 ఆదివారం జరగనుంది.

ఆసియా కప్‌లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్ ఎప్పుడు ప్రారంభమవుతుంది?

గ్రూప్ ఏలో భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే ఈ మ్యాచ్ రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్ టాస్ దానికి అరగంట ముందు అంటే సాయంత్రం 7:30 గంటలకు జరుగుతుంది.

యూఏఈలోని ఏ మైదానంలో భారత్-పాకిస్తాన్ మ్యాచ్ జరుగుతుంది?

2025 ఛాంపియన్స్ ట్రోఫీ మాదిరిగానే, ఈ భారత్-పాకిస్తాన్ మ్యాచ్ కూడా దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలోనే జరుగుతుంది.

ఇండియా-పాకిస్తాన్ మ్యాచ్ ఏ టీవీ ఛానెల్‌లో ప్రసారం అవుతుంది?

మీరు ఈ మ్యాచ్‌ను టీవీలో చూడాలనుకుంటే, టోర్నమెంట్ అధికారిక ప్రసారకర్త అయిన సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానల్ 1, 2, 3, 5లలో చూడవచ్చు.

భారత్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ ఏ ప్లాట్‌ఫామ్‌లో ఆన్‌లైన్‌లో ప్రసారం చేస్తుంది?

## ఫోర్లు, సిక్స్‌లతో రెచ్చిపోయిన రోహిత్ శర్మ

భారత వన్డే జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ సెప్టెంబర్ 11, గురువారం ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను షేర్ చేశాడు. అందులో అతను నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తున్నట్లు కనిపించాడు. ఈ వీడియోలో, మళ్ళీ మైదానంలోకి రావడం చాలా గొప్పగా అనిపిస్తుందని రోహిత్ చెప్పుకొచ్చాడు. రోహిత్ కొంతకాలంగా భారత మాజీ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్‌తో కలిసి శిక్షణ పొందుతున్నాడు. అతను చివరిసారిగా మార్చి 2023లో భారత జట్టు తరపున ఆడాడు.ఆస్ట్రేలియాతో జరిగే మూడు వన్డే సిరీస్ కోసం భారత జట్టు ఎంపికకు ముందు అతని కొత్త పోస్ట్ వచ్చింది. భారత జట్టు వచ్చే నెలలో ఆస్ట్రేలియాకు వెళుతుంది. అక్కడ మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. రోహిత్ గత సంవత్సరం టీ20 క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. ఇటువంటి పరిస్థితిలో, ఇప్పుడు అతనికి ఒకే ఒక ఫార్మాట్ మిగిలి ఉంది.భారత్, ఆస్ట్రేలియా మధ్య తొలి వన్డే అక్టోబర్ 19న పెర్త్‌లోని ఆప్టస్ స్టేడియంలో జరగనుండగా, మిగిలిన రెండు మ్యాచ్‌లు అక్టోబర్ 23, 25 తేదీల్లో అడిలైడ్, సిడ్నీలో జరుగుతాయి.ఆస్ట్రేలియా ఏ తో జరిగే మూడు 50 ఓవర్ల మ్యాచ్‌లకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఇండియా ఏ జట్టులో ఎంపిక చేయవచ్చని వార్తలు వచ్చాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ 3, అక్టోబర్ 5 తేదీలలో కాన్పూర్‌లోని గ్రీన్ పార్క్ స్టేడియంలో ఇండియా ఏ జట్టు ఆస్ట్రేలియా ఏ తో మూడు అనధికారిక వన్డేలు ఆడనుంది. ఆస్ట్రేలియాతో జరిగిన 46 వన్డేల్లో రోహిత్ 2407 పరుగులు చేయగా, ఆరుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన జట్టుతో జరిగిన 50 మ్యాచ్‌ల్లో విరాట్ కోహ్లీ 2451 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు రోహిత్ ఎంపికై అక్కడ కనీసం ఒక మ్యాచ్ ఆడితే, సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, ఎంఎస్ ధోని, విరాట్ కోహ్లీ తర్వాత భారతదేశం తరపున 500 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన ఐదవ భారత క్రికెటర్‌గా అతను నిలుస్తాడు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..